

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 11-10-2025 | పేజీలు: 16


# సిర్పూర్(టి) నియోజకవర్గంలో నీలిజెండా పాతుతాం

- ఇక్కడ అన్యాయం ఉంది.. అభివృద్ధి జరగలేదు

బీఎస్పీ నాయకుడు దుర్గం ప్రవీణ్ కుమార్

- కొమ్ముగూడ గ్రామంలో దుర్గం ప్రవీణ్ పర్యటన
- ప్రవీణ్ సమ క్షంలో బీఎస్పీ పార్టీలో చేరిన యువకులు
- పార్టీ కండువలు కప్పి ఆహ్వానించిన నేత

5లో

# వచ్చే సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి) :** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం, వచ్చే సోమవారం (13 )నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో యథావిధిగా ప్రజావాణి ని ర్వహించబడుతుందని జిల్లా క లెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్ర జావాణిని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజల వి నతులను స్వీకరించేందుకు ప్ర జావాణిని మళ్లీ యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తె లిపారు.



# విలేజ్ పోలీస్ విధులు కీలకం

- రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల ప్రవ ర్తనను ప్రతివారం పరిశీలించాలి
- శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగించే వారి వివరాలు తీసు కొని బైండోవర్ చేయాలి
- సన్మార్గంలో ఉన్న, ప్రవర్తన మా ర్చుకున్న రౌడీలపై, రౌడీ షీట్ ఎత్తివేసేల చర్యలు చేపట్టాలి
- జిల్లాలో ఉన్న గన్ లైసెన్సులపై సమీక్ష
- నేర పరిశోధనలో మరింత అప్రమత్తతో విధుల నిర్వహణ
- ప్రతి ఒక్క నిందితుడి వేలి ము ద్రలను సేకరించి నమోదు చేయాలి
- గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లా నిర్మాణానికి కృషి
- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో, ఇంద్రవెల్లిలో
- రెండు సబ్ డివి జన్ లతో వేరువేరుగా సమీక్ష సమావేశం

8లో




# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉం డాలి

అదనపు కలెక్టర్ శ్యామలా దేవి

జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

8లో

# సింగరేణిలో నిలిచిపోయిన నియామకాలను, బదిలీలను పూర్తి చేయాలి

**ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్**



**మంచిర్యాల ,10,అక్టోబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి సంస్థలో స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి కారణంగా సింగరేణిలో నిలిచిపోయిన బదిలీలను నియామకాలను అలాగే ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఐఎన్టియుసి సెక్రెటరీ , జనరల్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి .జనక్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన సింగరేణి యజమాన్యానికి లేఖ రాశారు. కోర్టు ఎన్నికల కోడ్ పై విధించిన ఆంక్షలకు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ అంశాలను త్వరగా పరిష్కరించాలన్నారు. డిపెండెంట్ ఉద్యోగుల వారసులు మెడికల్ పూర్తి చేసుకొని నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని , దాదాపు 373 మందికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా, గత మెడికల్ బోర్డులో అన్ ఫిట్ కాని ఉద్యోగులకు రివ్యూ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే పునః పరిశీలన జరపాలని, అలాగే రెగ్యులర్ మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. ఎంజిటి మేనేజ్మెంట్ ట్రైనీ నియామక పత్రాలను కూడా వెంటనే అందజేయాలన్నారు. సింగరేణి ఉద్యోగుల మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద మరొకసారి వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న విజిలెన్స్ సమస్యలను కూడా తక్షణం పరిష్కరించాలని ఆయన లేఖలో డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా నిలిచిపోయిన అంతర్గత బదిలీల విధానాన్ని పాత పద్ధతిలోనే మళ్లీ కొనసాగించి అమలు చేయాలని కోరారు. ఈ అంశాలపై సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయకతో సమావేశమై చర్చిస్తానని ఆయన తెలిపారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**




**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి:** సమాచార హక్కు చట్టంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అర్జిదారులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో పారదర్శకత,జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఉద్యోగులను సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**మంచిర్యాల ,10,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** జాతీయ తపాలా దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలో వెంకటాద్రి టౌన్ షిప్ పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్న బిపిఎం నంద కిషోర్, పోస్ట్ మెన్ లు జితేందర్,సౌజన్య లకు ఎండనక, వాననక ప్రతి క్షణం ప్రజలకు సమాచారం అందిస్తున్న వీరిని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, దాదాపు 150 సంవత్సరాల నుంచి ఇండియా పోస్టల్ శాఖ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని ముందుకు కొనసాగు తుందన్నారు .లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తూ ప్రజలకు ఉత్తరాలు చేరవేయడం కాకుండా, పొదుపు, భీమా సౌకర్యాలు కల్పిస్తుందని, పాస్ పోర్ట్, ఆధార్ కార్డ్ సేవలు,లైఫ్ సర్టిఫికేట్, స్పీడ్ పోస్ట్, లాజిస్టిక్ సేవలు అందిస్తుందని, ప్రైవేట్ కొరియర్ సర్వీసుల కంటే తక్కువ ధరకు పార్సిల్స్, అందించడంలో తపాలా ఉద్యోగుల సేవల అనిర్వచనీయం అని అన్నారు . కావున తపాలా ఉద్యోగులను గౌరవించడం,వారికి సముచిత స్థానం కల్పించడం ప్రజల బాధ్యతగా గుర్తించాలని కోరారు . ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారిరాజయ్య,ఎం.రాజనర్సు,సర్జిత్ సింగ్,బంగారి మల్లయ్య,సత్యనారాయణ,,ప్రతాప్ సింగ్, రామిరెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఈ నెల 13న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి:** జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హోమియోపతి వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ద

# విద్యుత్ అంతరాయం ...

**లక్షెట్టిపేట అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా రేపు తేదీ 11/10/2024 శనివారం వెంకట్రావు పేట సబ్ స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10:00 గంటల నుండి 11 :30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని లక్షెట్టిపేట ఏఈ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరావుపేట, దౌడపల్లి, రంగపేట, చలంపేట్ హనుమంతపల్లి, చందారం, కొమ్ముగూడెం, ఎల్లారం, కొత్తూరు గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోదారులు సహకరించాలని ఆయన కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** 33 కేవీ అందుగుల పేట ఫీడర్ లో మరమ్మతులలో భాగంగా 33/11 కేవీ క్యాతనపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో క్యాతనపల్లి, ఏ జోన్, బీజోన్, అమరవాది గ్రామాలకు శనివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు క్యాతనపల్లి విద్యుత్ శాఖ ఏఈ బి.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# మంచిర్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణుల నిరసనలు



మంచిర్యాల ,10,అక్టోబర్ (ప్రజాజ్యోతి ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంలో హై కోర్టు స్టే విధించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన మేరకు శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పి ) మంచిర్యాల జిల్లా జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టారు .స్థానిక ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద, అలాగే రోడ్డుపై ఆందోళన కార్యకరమాలన చేపట్టి బీసీ ద్రోహి అంటూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు .ఈ సందర్భంగా టీఆర్పి జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ మాట్లాడుతూ, పార్టీ నాయకుడు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్ర బందు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బందు నిరసనలను మంచిర్యాల జిల్లాలో కూడా చేపట్టినట్లు తెలిపారు . స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంలో హై కోర్టు స్టే విధించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భావిస్తుందని ,కోర్టులో నిలబడని జి ఓ ను తీసుకొచ్చి బీసీ వర్గాల ప్రజలకు రెడ్డి రేవంత్ ధోకా చేశాడన్నారు . గతం లోనే 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ అమలు చేస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి జి.ఓ 9 ద్వారా ఇంప్లిమెంట్ చేదామని చెప్పి నామ మాత్రంగా తీసుకు వచ్చారని అది కోర్ట్ లో నిలబడదని తెలిసి కూడా ఆ హామీని చెప్పుకోవడానికి మాత్రమే అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిఓ ను తెచ్చిందని విమర్శించారు. తమ పార్టీ నేత మల్లన్న చెప్పిన విధంగా అది కోర్ట్ లో నిలబడలేదని , బిసి ల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని తేలి పోయిందని అన్నారు . బిసి లకు రాజ్యాధి కారం వస్తే తప్ప బిసి ల హక్కులు దక్కవని బిసి సమాజం గ్రహించాలని అన్నారు . తెలంగాణ రాజ్యాధికార పార్టీ కి తీన్మార్ మల్లన్న కు ప్రజలు ,బిసిలు అండగా ఉండాలని , తమ పార్టీ అధికారంలోకే వస్తేనే బిసిలకు రావలసిన వాటా వస్తుందన్నారు . అన్ని బిసి సంఘాలను కూడా కలుపుకుని సంఘటితం చేసుకుంటూ ముందు వెళుతున్నామని తెలిపారు. .అనంతరం సి ఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

+ ఘనంగా సహ చట్టం వారోత్స వాలో భాగంగా ఆర్టిఐ, సామా జిక కార్యకర్తల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
+ ముఖ్య అతిథిగా హాజరైన సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కమలాకర్



సిర్పూర్(టి)అక్టోబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్టీఐ మరియు సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచార హక్కు చట్టం వారోత్సవాలు నిర్వహించాలని ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఆర్టీఐ కార్యకర్తలు %ఽ% సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు డా, కొండగుర్లే కమలాకర్, సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ! జవాబు దారితనం, పారదర్శకత కోసమే సహ చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం పౌరులకు గల ప్రాథమిక విధులు, బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులందరికీ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తు దారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. గ్రామస్థాయి వరకు గల ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం కొరకు ఆర్టిఐ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలో గల ఆర్టిఐ సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టిఐ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, క్రాంతికారి హమాలి యూనియన్ గౌరవ జిల్లా అధ్యక్షులు షేక్ సైజాద్ హుస్సేన్, ఎస్ఆర్పిసి జిల్లా అధ్యక్షులు మస్కరాజు, డైరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పసుపుల విజయ్, నేతకాని మహర్ జిల్లా కార్యదర్శి మునీశ్వర్ సుదర్శన్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బోరేకర్ గంగారాం, సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా కమిటీ సభ్యులు మేకల జితేందర్, సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్, తప్రే, ఆనంద్, సుక్దేవ్ హరీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధన ధాన్య మిషన్ ప్రారంభం.

బెల్లంపల్లి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) : ధన ధాన్య మిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రసూన కోరారు. శనివారం ఉదయం పది గంటలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా "ప్రధానమంత్రి ధన-ధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల స్వావలంబన మిషన్ ప్రారంభం కానుందని వివరించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, పశుసంవర్ధకం, మత్స్య సంపద, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 1100 కి పైగా ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంను న్యూఢిల్లీలో ప్రారంభిస్తారన్నారు. ప్రధాన మంత్రి ధన-ధాన్య కృషి యోజన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంను కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి, మంచిర్యాలలో ఏర్పాటు చేశామని, ఇట్టి కార్యక్రమానికి రైతు సోదరులు, విద్యార్థులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొనాలని కోరారు.

# బీసీలకు అన్యాయం చేస్తే సహించం.

బెల్లంపల్లి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి): బీసీలకు అన్యాయం చేస్తే సహించం అని బీసీ నాయకులు అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో స్టే విధించడం దారుణం అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయంపై అన్ని రాజకీయ పక్షాలు కలిసి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎర్ర సువర్ణ మాట్లాడుతూ బీసీల న్యాయ పరమైన డిమాండ్ 42% రిజర్వేషన్లను ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని కోరారు. మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలంతా ఏకం కావాలన్నారు. బీసీల హక్కుల పరిరక్షణే మన ధ్యేయంగా బీసీలంతా కలిసి రావాలన్నారు. మేము ఏ రాజకీయ పార్టీక గాని, ఏ వర్గానికి గాని, ఏ కులానికి గాని వ్యతిరేకం కాదు. మా హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం అన్నారు. అనంతరం మద్దెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ల విషయంలో ప్రతి రాజకీయ పార్టీ సహక రించాలని, రాబోయే ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వేల్పుల రాజేందర్, గైని శంకర్, తొంగల శ్రీనివాస్, ఆంగల రాజేశం, పి నర్సింహులు, ఎ శివకుమార్ పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు స్వాధీనం

ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా క్రైమ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి : గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదైన సంఘటన తిర్యాణి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరా ప్రకారం.. తిర్యాణీ మండలంలోని కొద్దుగూడ గ్రామానికి చెందిన ఆత్రం పాపారావు కందిపంటలో గంజాయి సాగు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం సోదాలు నిర్వహించగా పొలంలో 10 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.






## నిరంతర ఉపాధ్యాయ ఉద్య మకారులు కామ్రేడ్ నాగటి నారాయణ ఆశయాలు కొనసాగిస్తాం

**టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి**

**సిర్పూర్(టి) అక్టోబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ మండలం ఆదర్శ నగర్‌కు చెందిన యూటిఎఫ్ పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమకారులు కామ్రేడ్ నాగటి నారాయణ జీవితం ఉద్యమ కార్యకర్తగా ప్రారంభమైందని తెలిపారు.రాష్ట్ర నాగటి నారా యణ యొక్క3వ వర్ధంతి కార్య క్రమం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన టిఎస్‌యూటిఎఫ్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి కామ్రేడ్ మాట్లాడుతూ నాగటి నారాయణ నిరంతర ఉపాధ్యాయ ఉద్యమ కారుడని, యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు జాతీయ స్థాయిలో ఎస్టిఎఫ్ఐ ఉపాధ్య క్షుడిగా ఉపాధ్యాయ ఉద్యమానికి 3దశాబ్దాల పాటు విశిష్టమైన సేవలు అందించిన అమరజీవి కామ్రేడ్స్ నారాయణ ఆశయా లను కొనసాగిస్తామని, ఉపాధ్యాయ ఉద్యమానికి దిక్సూచిగా పనిచేసిన ఆయన మనల్ని విడిచి వెళ్లి మూడు సంవత్సరాలు గడిచిందని, వారి స్పూర్తిగా విద్య రంగాభివృద్ధి కోసం ఉపాధ్యాయ ఉద్యమంలో మరింత భాగస్వా ములవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ నాయకులు ప్రీతి,యం.రాజకమలాకర్‌రెడ్డి,పి.మహేష్,కే.హరిష్,డి. సురేష్,వి.సమత కుమారి,సుధ పాల్గొన్నారు.

## మంచిర్యాల రాంనగర్ 33/11 కెవి సబ్ స్టేషన్ పరిదిలో నేడు విద్యుత్ ఉండదు

**మంచిర్యాల ,10,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక మంచిర్యాల రాంనగర్ 33/11 కెవి సబ్ స్టేషన్ పరిదిలో నేడు (శని వారం ) విద్యుత్ సరపరా ఉండదని విద్యుత్ శాఖ, మంచిర్యాల టౌన్1 అధికారులు తెలిపారు . మరమ్మత్తుల కారణంగా మంచిర్యాల పరిధిలోని ఐబి .రాంనగర్ ,మార్కెట్ ఏరియా ,పాత మంచిర్యాల ,కాలేజి రోడ్డు ,రెడ్డి కాలనీ ,గోసేవ మండల్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంఛి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ విషయాన్నీ గమనించి వినియోగదారులు తమకు సహకరించగలరని మనవి చేస్తున్నామన్నారు

## బాక్సింగ్ జోనల్స్ లో జాం సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థినికి బంగారు పతకం

**సారంగాపూర్ అక్టోబర్ 10 (ప్రజాజోతి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి అండర్ 17 బాక్సింగ్ పోటీలు ఎన్టీఆర్ మినీ స్టేడియం లో బాల బాలికల కు ఎంపిక పోటీలు




నిర్వహించరు.ఈ పోటీలలో జాం సాంఘిక సంక్షేమ పాఠశాల చెందిన బి కవిత బంగారు పతకం, వి అక్షయ జె.సుహాసిని వెండి పతకాలను సాధించరని ఈ విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో జరిగే బాక్సింగ్ పోటీలలో విజయం సాదించాలని కళాశాల ప్రిన్సిపల్ బి సంగీత తెలిపారు. క్రీడారంగం లో విద్యార్థిలను నైపుణ్యం గుర్తించి తీర్చి దిద్దిన పిఈటి సుప్రియ కు కళాశాల సిబ్బంది అభినందించారు.

# సింగరేణి భూమి కబ్జాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

**బెల్లంపల్లి, అక్టోబర్ 10, ( ప్రజాజ్యోతి):** సింగరేణి భూమిని కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. శుక్రవారం మందమర్రి జీఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ వెనకాల గల సౌత్ కాస్కట్ గనికి సంబంధించిన భూమి కబ్జా కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. భూమిని పూర్తిగా సింగరేణి స్వాధీనంలోకి తీసుకోవాలన్నారు.1928లో సింగరేణి బొగ్గు గనులు ప్రారంభించిందన్నారు. పట్టణంలో అనేక బొగ్గు గనులతో, కార్మిక బస్తీలతో నిండు పున్నమి చంద్రునిలా పట్టణం వికసించేదన్నారు. సింగరేణి కంపెనీకి 80 సంవత్సరాలుగా సిరులు అందించిన పట్టణంలో బజార్ ఏరియాకు సౌత్ కాస్కట్ బొగ్గు గని నడిచిందని, ఈ గనికి అనుకొని క్యాంటీన్, ఎస్ఎంపిసి ఆఫీస్, కోల్ శాంపిల్ ఆఫీస్, సివిల్ డిపార్ట్మెంట్, లాంప్ క్యాబిన్ కార్యాలయం ఉండేవన్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం, పద్మశాలి ఫంక్షన్ హాల్ స్థలంలో సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు, క్యాజువల్ వర్కర్స్ ను డిస్ట్రిబ్యూషన్ చేసే ఆఫీసు, సిమెంట్ పోల్స్, సిమెంట్ ఇటుకలు ఈ స్థలంలో తయారు చేసేవారన్నారు. సింగరేణి అధికారులు గతంలో పనిచేసిన వారు ఇట్టి స్థలాన్ని రెండు దేవాలయాలకు ఇచ్చారని, పద్మశాలి భవన్లో ఇప్పటికే సింగరేణి యాజమాన్యం ఇచ్చిన స్థలం కాంపౌండ్ వాల్ లోపల ఇంకా ఖాళీ స్థలం ఉన్నప్పటికీ కాంపౌండ్ వాల్ అవతల దేవుని విగ్రహాల పేరట పూజలు చేయడం అంటేనే ఖాళీ స్థలాన్ని కబ్జా చేయడం సమంజసంగా లేదన్నారు. ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం, సింగరేణి అధికారులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని ఎమ్మెల్యేపై వాస్తవాలను అర్థం చేసుకొని అట్టి స్థలాన్ని ఖాళీ చేయించడానికి సింగరేణి యాజమాన్యానికి సహకరించాలన్నారు. కబ్జాదారులను ప్రోత్సహించడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. సింగరేణి సీఎండీ వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఉత్పత్తి, ఉత్పాదకత అవసరాల రీత్యా ఏర్పాటు చేసిన ఎక్స్ప్లొరేషన్ డివిజన్ ఆఫీసు, ఏజెంట్ ఆఫీసు, వర్క్ షాప్, పవరోజ్, ఓల్డ్ సిఎస్పి, మమ్మద్ హుస్సేన్ షెడ్ టింబర్ యాడు, ఓల్డ్ జిఎం ఆఫీస్, టింబర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ లు ఉన్న భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. సింగరేణి స్థలాలను కబ్జాకోరుల నుండి కాపాడాలని, పద్మశాలి భవన్ ముందు నిర్మించిన అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి ఏఐటిసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి తిరుపతి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యుడు రత్నం రాజం, పట్టణ కోశాధికారి మంతన రమేష్, నాయకుడు రత్నం ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములను కబ్జా నుంఛి కాపాడాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**మంచిర్యాల/నస్పూర్ ,10,అక్టోబర్ ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములను కబ్జా నుంఛి కాపాడాలని మంచిర్యాల జిల్లా పరిపాలన అధికారి(ఏవో) కు నస్పూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు . మంచిర్యాల మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాల మేరకు నస్పూర్ పట్టణ అధ్యక్షులు హక్కురు సుబ్బన్న ఆధ్వర్యంలో నస్పూర్ శివారులోని సర్వే నెం.42 లో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూమి, అక్రమార్కుల కబ్జా నుంఛి కాపాడి ఆ భూమి చుట్టూ కంచె వేసి, కబ్జా చేయడానికి పాల్పడిన వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ, మంచిర్యాల జిల్లా ఏఓ కు వినతి పత్రం అందజేసినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ శివారులో సర్వేనెంబర్ 42 లోని ప్రభుత్వ భూమిని, ప్రభుత్వ కార్యాలయ నిర్మాణాల కొరకు కేటాయించడం జరిగిందని అందులో ,తహసిల్దార్ ఆఫీస్ కొరకు (10 గుంటలు), గ్రంథాలయ బిల్డింగ్ కొరకు (6 గుంటలు) భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు . అలాగే ఇన్కమ్ టాక్స్ బిల్డింగ్ కొరకు (30 గుంటలు), నస్పూర్ మున్సిపల్ కార్యాలయం కొరకు ( 1 ఎకరం 20 గుంటలు) అని తెలిపారు . వాటితో పాటు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ బిల్డింగ్ నిర్మాణ స్థలానికి అనుకోని (సర్వే నెం.42) ఉన్న దగ్గర కొన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అందులో ప్రభుత్వ భూమి కూడా ఉందని అన్నారు . టిఎన్జిఓ కాలనీ ప్రక్కన (సర్వే నెం.42) లో సబ్ స్టేషన్ వెనక ఉన్న మిగులు భూమి, గోవధ ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి కూడా కొంతమంది అమ్మడానికి ప్రయత్నిస్తున్నారన్నారు . నస్పూర్ శివారు సర్వేనెం.119 లోని ,ఐటిఐ కాలేజీ , ప్రగతి నగర్, అభినవ కాలనీల ప్రజలకు సంబంధించిన దేవాలయము ప్రక్కన ఉన్న భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరినట్లు తెలిపారు .తాము తెలిపిన ఈ అన్ని విషయాలపై నస్పూర్ మండలంలోని ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా చూసి, ఇక్కడ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకొని చట్టపరంగా వారిని శిక్షించాలని కోరామన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, టిబిజికేఎస్ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని



✦ సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ లో ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఎస్సై కు సురేష్ కు ఫిర్యాదు

**సిర్పూర్(టి) అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ప్రవక్త పై అనుచిత, అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని ఎస్సై సురేష్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ముస్లిం యూత్ మాట్లాడుతూ!మధ్యప్రదేశ్లో జరిగిన ఓ కార్య క్రమంలో ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా రాజాసింగ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ,ఇటీవల జరిగిన ఒక ర్యాలీలో ప్రవక్త మొహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అవమాన కరమైన వ్యాఖ్యలు చేశారని అట్టి వ్యాఖ్యల వీడియో సోషల్ మీడి యా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్‌గా మారాయని ప్రపంచంలో ఉన్న ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడి అలజడి సృష్టి స్తు ప్రశాంతంగా ఉన్న వాతావర ణంలో గొడవలు సృష్టించడానికి ముస్లింలపై చిచ్చు పెడుతూ గొడవలకు కారణమవుతున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై వెంటనే కేసు నమోదు చేయాల ని ఎస్సై సురేష్ కు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే రాజసింగ్ పై శాలిబండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు ఎమ్మె ల్యే రాజాసింగ్ పై బిఎన్ఎస్ చట్టం ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద శాలి బండ పోలీసులు కేసు నమోదు చేసి చేశారని గుర్తు చేశారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవక్తపై అవమానకర మైన వ్యాఖ్యలు చేసిన గోషామ హల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై సిర్పూర్ (టీ) లో కూడా కేసు నమోదుచేసి చట్టపరమైన చర్య లు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని,సిర్పూర్ (టి) ముస్లిం యూత్ యువకులు డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరం చేస్తామని హెచ్చ రించారు.ఈ కార్య క్రమంలో సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని మాకిడి రైల్వే స్టేషన్ సమీపంలో ఆవుపై పులి దాడి

**నవ్వేగాం కు చెందిన జున్గారే శివరాం కు చెందిన ఆవు మృతి నష్టపరిహారం అందిస్తాం**

**అటవీ జంతువులను హాని తలపెట్టదు.అటవీ జంతువు లను హింసించడం ఇబ్బందులు కలిగించడం చట్టరీత్యా నేరం**

**జంతువులను హాని కలిగిస్తే అనిమల్ యాక్ట్ జంతు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది**

**సిర్పూర్ (టి) ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్**

సిర్పూర్(టి): అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలంలో పెద్ద పులి హల్ చల్ మండల కేంద్రంలో ఆవు పై పులి దాడి మృతి చెందిన ఆవు ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మేతకు వెళ్లిన నవ్వేగావ్ కు చెందిన జునుగారే శివరాం కు చెందిన ఆవు పై పెద్దపులి దాడి చేయడంతో ఆవు మృతి చెందిం దని అన్నారు. మృతి చెందిన ఆవుకి మూడు సంవత్సరాలు వయసు ఉంటుందని ఈ దాడి సిర్పూర్ (టి) పరిధిలోని మాకు డి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిం దని అన్నారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు యజమాని జునుగారే శివరాంకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తా మని అన్నారు.మండల కేంద్రంలో పెద్దపులి సంచారిస్తుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అడవికి వెళ్లే టప్పుడు గుంపులుగా వెళ్లాలని పశు వుల కాపారులు జంతువు లను మేతకు తీసుక వెళ్లేటప్పుడు హుషారుగా ఉండాలని అన్నారు. జంతువులను హాని తలపెట్ట వద్దని, వారిని హింసాత్మకంగా వేటాడకూడదని



అన్నారు. జంతువులను హాని తలపెట్టిన, హింసించిన, చంపిన ఎనిమల్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అడవిజంతువుల దాడిలో మృతి చెందిన పెంపుడు జంతువులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తామని ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను పరామర్శించిన మంత్రి

**వివేక్ మంచిర్యాల, 10, అక్టోబర్ ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలపై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తెలంగాణ యువత దేశవ్యాప్తంగా మాత్రమే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫెడరల్ ఎంప్లాయ్మెంట్ ఏజెన్సీ , గోథే జెంట్రమ్ హైదరాబాద్, జర్మనీ ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో 'టామ్కామ్' ప్రాజెక్టను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. "ఆస్బిల్డింగ్ ప్రోగ్రామ్" కింద టెక్నికల్ ట్రేడ్స్, లాజిస్టిక్స్, కన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో అత్యుత్తమ శిక్షణ అందిస్తు న్నారు. అలాగే, 'ట్రిపుల్ విన్' ప్రాజెక్ట్ కింద జర్మనీ సహకారంతో అర్హత కలిగిన తెలంగాణ నర్సులకు ఉచితంగా జర్మన్ భాషా శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగా వకాశాలు కల్పిస్తున్నామని, 'బ్రిడ్జింగ్ బార్డర్స్' ప్రోగ్రామ్ ద్వారా నర్సింగ్ విద్యార్థులకు డిగ్రీతో పాటు జర్మన్ భాషలో శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టను నిమ్స్, టీఎస్ఆర్టీసీ నర్సింగ్ కాలేజీలలో విజయవంతంగా ప్రారంభించామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఆఫీసర్ తూడురూ దత్తాత్రేయ ఆధ్వ ర్యంలో

**నీడనిచ్చే100 చెట్లను నాటిన ప్రిన్సిపాల్,సిబ్బంది విద్యార్థుల**




**సిర్పూర్(టి) అక్టోబర్ 10, జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున స్పెషల్ఆఫీసర్ తూడూ రు దత్తాత్రేయ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి నీడనిచ్చే 100 చెట్లను నాటారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ మాట్లాడుతూ! ఎన్ఎస్ఎస్ యూనిట్ 7 రోజుల స్పెషల్ క్యాప్స్ సందర్భంగా 5వ రోజు కార్యచరణ లో భాగంగా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్లాంటేషన్ ప్రోగ్రాంను ఘనం గా నిర్వహించామని అన్నారు. అందులో భాగంగా ప్రైమరీ స్కూ ల్,గ్రామపంచాయతీ మరియు విలేజ్లో వివిధ ప్రాంతాలలో కాను గా, గుల్మోహన్ వివిధ రకాలైన క్రీడనిచ్చే 100చెట్లను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలోకళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహం,లెక్చరర్స్ దేవేందర్,వెంకటేశం,అసిస్టెంట్ ప్రొఫెసర్ శారదా,కరీం లతో కలసి నీడనిచ్చే 100 చెట్లను నాటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థిని/విద్యా ర్థులు, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది సత్యనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) యోజకవర్గంలో నీలిజెండా పాతుతాం

**సిర్పూర్(టి): అక్టోబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండలం కేంద్రం లోని కొమ్ముగూడెం గ్రామంలో బీఎస్పీ పార్టీ యువ నాయకులు దుర్గం ప్రవీణ్ కుమార్ పర్యటన భాగంగా ఆ గ్రామ యువకులు చాలామంది వారి సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఆహ్వానించిన అనంతరం వారికి పార్టీ కండ్రోల్ కప్పి స్వాగతం చెప్పారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులను గెలిపించుకోవడానికి సైన్యంలాగా పనిచేయాలని దుర్గం ప్రవీణ్ కుమార్ అన్నారు. అనంతరం దుర్గం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ!సిర్పూర్(టి)నియో జకవర్గంలో ఉందని అన్యాయం ఉందని,అభివృద్ధి ఏమాత్రం లేదని ఆరోపించారు.రాష్ట్రంలోని మొట్ట మొదటి నియోజకవర్గం అదే విధంగా,మొట్టమొదటి ఓటరు కూడా సిర్పూర్(టి)తోనే ప్రారంభం అవుతుందని ఇంత చరిత్ర గల మొదటి నియోజకవర్గం ఇప్పటి వరకు అభివృద్ధికి నోచుకోకుండా అమడ దూరంలో ఉందని అన్నా రు రాబోయే రోజుల్లో నీలి జెండా లు పాతుతాం అని అన్నారు. ఇక సిర్పూర్ లో నకిలీ బహుజన వాదులు వేదికల మీద రాజకీయ రక్తి కట్టిస్తూ దొరలకు ఊడిగం చేస్తున్నారని కాన్షీరామ్ చెప్పినట్టు రాజకీయ చెంచాలుగా ఉంటారని పేద వర్గాలు అప్రమత్తం అవ్వా లని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సిర్పూర్ నియోజకవర్గ పేద వర్గాలు సవాల్ చేస్తున్నారని నేడుసిర్పూర్ నియోజకవర్గంలో అన్యాయం ఉన్నది,అభివృధి లేదు,రోడ్లు లేవు బంధించబడింది అన్నారు, మరి గత 10 ఏండ్లు కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు? నాటి పాలకులు తాగి పడుకున్నారు వాళ్లు పని చేయలేదు, మరి మీ కెసిఆర్, కేటీఆర్, మంత్రులు గడ్డి పీకారా? సిర్పూర్ ను ఎందుకు పట్టించు కోలేదు?ఇక అలంపూర్ మీ సొంత నియోజకవర్గం రెడ్డీ కబంధ హస్తాలలో బంధి అయ్యింది అక్కడ రెడ్లు ఎవరికి చెప్తే వాళ్లకే ఓట్లు వేస్తున్నారు కదా? మీరు ఎందుకు మీ సొంత నియోజక వర్గంలో కోటలు బద్దలు కొట్టడం లేదు? అక్కడ ఎందుకు పేద వర్గాల మీద చేస్తున్న పెత్తనం పై మీరు ఎందుకు విముక్తి చేయడం లేదు? మీ సొంత తమ్ముడు పోటీ చేస్తే అక్కడ చిత్తు చిత్తుగా ఓడించారు,డిపాజిట్లు కూడా రాలేదు? మీరు ఎందుకు అక్కడ రెడ్ల నుంచి అలంపూర్ కి విముక్తి చేయడం లేదు? 119 నియో జకవర్గాలో అద్దంలాగ ఉన్నాయా ఒక్క సిర్పూర్ లోనే సమస్యలు ఉన్నాయ? మీ సొంత గ్రామంలో అనేక



ఇబ్బందులు ఉన్నాయి, రోడ్లు, నీటి సమస్య, బ్రిడ్జిలు లేవు కదా?వాటి మీద ఎందుకు మాట్లాడటం లేదు?స్థానిక ఎమ్మెల్యే పైన ఎందుకు మీరు పోరాటం చేయడం లేదు? బిజెపి నేతలను ఎందుకు వెనకేసుకొని వస్తున్నారు? కెసిఆర్ కోటలు బద్దలు కొడతా అని ఇప్పుడు కెసిఆర్ కోటలకు కావలీగ ఉన్నారు? నీలి జెండాలు 2 ఏండ్లు కూడా భరించలేకపోయారు. మీరు, అవి మోసే దమ్ము కేవలం మాకు మాత్రమే ఉన్నది మేమే నిజమైన బహుజనవాదూలం అని హితవు పలికారు, సిర్పూర్ లొ నా శవం ఉంటదని నేను ఇక్కడే ఉంటాను అని ఎందుకు మీరు నాగర్కర్నూల్ వెళ్లారో సిర్పూర్ పేద వర్గాలకి సమాధానం చెప్పండి? అవకాశవాదులు ఎవరో బహుజనవాధులు ఎవరో నేడు ప్రజలు గమనించాలి. రాబోయే రోజుల్లో సిర్పూర్ ఖాతా లో నీలి జెండాలు పాతుతం మా దగ్గర సింహాలు ఉన్నారు, మీ దగ్గర మేకలు ఉన్నారు, మేము మీరు చెప్పింది వినడానికి తల ఊపడా నికి,ఉయ్యాల ఊగడానికి సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు మీకు ఉంపుడు గతేలు కారు. యువకులు బిఎస్పి పార్టీని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో యువకులు, బిఎస్పి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# పత్తి పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్తి పంట కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను నిర్ణిత సమయానికి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ కోసం కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించాలని తెలిపారు. ఈ యాప్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. రైతులకు కపాస్ కిసాన్ అప్లికేషన్ వినియోగం గురించి విస్తృత అవగాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు 1800 599 5779 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. 8897281111 వాట్సప్ నెంబర్ను సంప్రదించడం ద్వారా రైతులు పత్తి అమ్మకాలపై వివరాలను తెలుసుకోవచ్చని వివరించారు. రైతులకు వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందించాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు తెలపాలని పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అన్ని వసతులు ఉండాలని వివరించారు. అగ్నిమాపక పరికరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. వే బ్రిడ్జిలకు నిర్ణీత గడువులలో స్టాంపింగ్ వేయించుకోవాలని చెప్పారు. పంటలు అమ్మగానే రైతులకు నిర్నిత గడువు లోపల డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే

**రాజకీయ నాటకాలే బీసీ రిజర్వేషన్లకు అన్యాయం.**

**సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లోపమా**

**నిర్మల్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి)** నిర్మల్ కేంద్రంలో ఈరోజు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టు స్టే విధించడం పట్ల ఆమ్ ఆద్మీ పార్టీ , నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ సయ్యద్ హైదర్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించకుండా, కేవలం జీ.వో.9 ద్వారా ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నించడం బీసీ వర్గాలను మోసం చేయడమే అని ఆమ్ ఆద్మీ పార్టీ బలంగా విశ్వసిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరియు కేంద్రంలోని బీజేపీ పార్టీ ఇద్దరూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన నాటకాల పరిణామమే నేడు బీసీలకు జరిగిన ఈ అన్యాయానికి మూల కారణం. కాంగ్రెస్ చర్యను సయ్యద్ హైదర్ తీవ్రంగా ఖండిస్తు బీసీలకు చట్టబద్ధత కల్పించకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ చర్యను నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ తీవ్రంగా ఖండించారు. ఈ




అప్రజాస్వామిక, చట్టవిరుద్ధమైన చర్యలపై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల ఆప్ పార్టీ సంపూర్ణ అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు బీసీల హక్కుల పరిరక్షణకు బలం చేకూర్చుతుందని ఆప్ దృఢంగా నమ్ముతుంది.సీఎం రేవంత్ రెడ్డికి చట్టాలపై అవగాహన లోపమా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ అత్యంత మేధావులైన అధికారులు ఉన్నప్పటికీ, జీ.వో. నంబర్ 9 ను బలహీనమైన పద్ధతిలో అమలు చేయాలని ఎందుకు నిర్ణయించారు అని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రశ్నిస్తోంది. చట్టబద్ధత లేకుండా కేవలం జీ.వో ద్వారా అమలు చేసిన రిజర్వేషన్లను హైకోర్టు రద్దు చేస్తుందని తెలిసి కూడా, ఈ నిర్ణయం తీసుకోవడం కేవలం బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ఆమ్ ఆద్మీ భావిస్తోంది. కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల అంశంపై పూర్తి చట్టబద్ధత కల్పించి, పారదర్శక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో శ్రీ బి. శ్రీనివాస్, శ్రీ సిహెచ్. వినోద్ కుమార్, శ్రీ అబ్దుల్ సాదిక్ పాల్గొన్నారు.



# నెమలిని వేటాడిన ముగ్గురు వ్యక్తుల అరెస్టు

**బోథ్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** నెమలిని వేటాడి చంపిన కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు బోథ్ అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో శుక్రవారం ఎఫ్ ఆర్ ఓ ప్రణయ్ వివరాలను తెలుపుతూ గురువారం రాత్రి సమయంలోపెట్రోల్ పంప్ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా సంచి తో సంచరిస్తూ ఉండడంతో తనిఖీలు నిర్వహించగా నెమలితోపాటుగా గుడ్లను వారి నుండి స్వాధీనపరచుకున్నట్లుగా తెలిపారు. ప్రధాన నిందితుడైన గాదిగూడ మండలంలోని ఖాండు రాంపూర్ గ్రామానికి చెందిన బడవల్ గంగా సింగ్,తో పాటుగా దత్తు బాలాజీలను పట్టుకున్నట్లు తెలిపారు. తదనంతరం వారిని విచారించగా గంగా సింగ్ మండలంలోని పొచ్చెర గ్రామంలో పాలేరుగా మిగతా ఇద్దరు వలస కూలీలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ పక్షి అయిన నెమలిని చంపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ, ఎఫ్ బి ఓ లు అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

# నిర్మల్ డీసీసీ పదవికి దరఖాస్తులు

**నిర్మల్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు స్థానిక డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు ఎవరైనా ఆసక్తి గల వారు డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. అధ్యక్షుని ఎంపిక చేసేందుకు ఏఐసీసీ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల పరిశీలకుడు అజయ్ సింగ్, పీసీసీ పరిశీలకుడుఅనిల్ కుమార్ నిర్మల్ కు వస్తున్నారని వెల్లడించారు. ఆశావాహులు కాంగ్రెస్ పార్టీకి ఎంతకాలంగా సేవ చేస్తున్నారనే వివరాలతో తమ దరఖాస్తును ఈ నెల 12 వ తేదీన డీసీసీ ఆఫీస్ లో అందజేయాలనీ సూచించారు.



# ఆదిలాబాద్ ప్రయాణ ప్రాంగ ణంలో స్టేషన్ మాస్టర్ పై దాడికి ప్రయత్నించిన పీకేట్ డిపో టీ మ్ డ్రైవర్






**మావల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ):** జిల్లా ప్రయాణ ప్రాంగణంలో సమయం సుమా రు 9:40 నిమిషాల ప్రాంతంలో పీకేట్ డిపోకు చెందిన టీమ్ డ్రైవర్ స్టేషన్ మాస్టర్ పై దాడి కి యత్నించారు. బిగ్గరగా అ రుస్తూ, దూషిస్తూ గోల చేసిన సన్నివేశం ప్రయాణ ప్రాంగణం లో ప్రజలను భయాందోళనకు గురిచేసింది, హైదరాబాద్ ప్లా ట్ఫామ్ పై పీకేట్ డిపోకు చెంది న %+ 09 % 0177 బస్సు నిలి పి ఉంది, ఆ సమయంలో ఆది లాబాద్ డిపోకు చెందిన సూప ర్ లగ్జరీ బస్సు, పీకేట్ డిపోకు సంబందించిన రాజధాని బస్సు పక్కన ఉన్నా ఫ్లాట్ ఫారం పై వేయడంతో పీకేట్ డిపోకు చెం దిన టీమ్ డ్రైవర్ స్టిరింగ్ పై నుండి దిగి వచ్చి స్టేషన్ మాస్ట ర్ ను దూషిస్తూ అరవడం మొ దలు పెట్టాడు, అది టైమింగ్ బస్సు అని స్టేషన్ మాస్టర్ చె ప్పినా వినకుండా అసభ్య కర మైన పదజాలంతో దుషించా డు, వీరి ఇరువురి మధ్య కొంత సేపు భయంకరమైన ఘర్షణ వాతావరణం నెలకొంది.పీకేట్ డ్రైవర్ ససేమిరా అన్నట్లు స్టేష న్ మాస్టర్ కు చూపుడు వెలు చూపిస్తూ భయభ్రాంతులకు గురిచేసాడు, ఒక్క సారిగా అ క్కడికి పోలీసులు చేరు కోవ డంతో ప్రయాణ ప్రాంగణంలో పరిస్థితి ప్రశాంత వాతావరణం నెలకొంది. ఒక బాధ్యత గల ప దవిలో ఉన్నట్టు వంటి స్టేషన్ మాస్టర్ పై పీకేట్ డిపో టీమ్ డ్రైవర్ అలా గాంబీర్యంగా అరవడం, దూషించడం పై పలువురు ఆర్టీసీ ఉద్యోగులు ఆగ్రహం వ్యకం చేశారు. స్టేషన్ మాస్టర్ లకు భద్రత లేకుండా పోయిందని ఆన్నారు, ఒక బా ధ్యత గల డ్రైవర్ ఉద్యోగం చే స్తూ పది మందికి డ్రైవర్లకు ఆ దర్శంగా నిలువాల్సింది పోయి అసభ్య కరమైన పదజాలం వా డటం పై డ్రైవర్ యొక్క క్రమశి క్షణ బయట పడింది. తెలంగా ణా ఆర్టీసి శాఖ డ్రైవర్స్ ప్రయా ణికులపట్ల చాకచక్యంగా వ్యవ హరించడానికి ఎన్నో శిక్షణ తర గతులు పెట్టి ఆర్టీసీ తమ ఆదా యాన్ని పెంచే దిశగా అడుగు లు వేస్తుంటే ఇటువంటి డ్రైవర్ల వల్ల ఆర్టీసీ అదాయానికి పెద్ద ఎత్తున గండి పడే అవకాశం ఉందని ఆర్టీసీ సిబ్బంది, ప్రయా ణికులు డ్రైవర్ పై తమ అభి ప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# బాల శంకర్ కృష్ణ సేవలు యు వ తకు ఆదర్శనీయం



**ఆయన సేవలు సమాజానికి ఇంకా అవసరం**

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక వే త్త బాల శంకర్ కృష్ణా సేవలు అమోఘం, అపూర్వం అని, ఆ యన సేవలు నేటి సమాజానికి ఇంకా అవసరం అని ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్ అన్నారు. బాల శంక ర్ కృష్ణా పుట్టినరోజు సందర్భం గా జిల్లా కేంద్రంలోని స్థానిక త రం గిణి గార్డెన్స్ లో శుక్రవారం జన్మ దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా బాల శంక ర్ కృష్ణా ను నగేష్ శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల శంకర్ కృ ష్ణా వివేకానంద స్వామిని స్ఫూ ర్తిగా తీసుకుని ఆయన అడు గు జాడల్లో సేవా కార్యక్రమాల లో ముందుండి యువతకు ఆ దర్శంగా నిలుస్తున్నారని,బాల శంక ర్ కృష్ణ సేవలు నేటి యు వతకు ఆదర్శ నీయమని అ న్నారు. బాల శంకర్ కృష్ణా సేవ లు సమాజానికి ఎంతో అవస రమని అన్నారు. సేవా పదం లో సారి కొత్త అధ్యాయానికి శ్రీ కారం చుడుతూ గత 25 సం వత్సరాల నుండి ఎన్నో సామ జిక సేవా కార్యక్రమాలకు పెద్ద పీ టవేస్తున్న, యువజన సం ఘాల సమితి జిల్లా అధ్యక్షు డు, శ్రీ అంజనీపుత్ర చిరంజీవి సేవ సమితి జిల్లా అధ్యక్షుడు, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ గా కొనసాగుతున్న యువకుడు, ఉత్సాహవంతుడు, సామాజిక కార్యకర్త బాల శంకర్ కృష్ణ తన 45 వ జన్మదిన కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో సం తోషంగా ఉందని అన్నారు. గ త కొన్ని సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అనేక మం దికి బాల శంకర్ కృష్ణా ఆదర్శం గా నిలిచారని అన్నారు. వివిధ సామాజిక సేవా రంగాల్లో తన దైన ముద్ర వేసుకున్న బాల శం కర్ కృష్ణా జన్మదినం సందర్భం గా యువజన సంఘాల సమి తి సభ్యులు అతని సేవలను గుర్తిస్తూ ఆయన జన్మదిన వే డుకలను ఘనంగా నిర్వహిం చారు. డిస్టిక్ విజలెన్స్ %ఽ% మా ని టరింగ్ సభ్యులుగా నియ మితులైన కృష్ణకి పలువురు నేతలు, యువకులు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యువజన సంఘాల సమి తి అధ్యక్షులు ఉరే గణేష్, గౌర వ అధ్యక్షులు ఠాకూర్ రాణా ప్ర తాప్ సింగ్, ముఖ్య సలహా దా రులు బైరి సాయన్న, బెస్ట్ ఫ్రెం డ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్య క్షుడు అబ్దుల్ అజీజ్, దళిత సంఘాల నాయకులు మల్యా ల మనోజ్ కుమార్, భీమ్ రా వ్, నక్క రాందాస్, వివిధ స్వ చ్ఛంద సంఘాల అధ్యక్ష ఉపా ధ్యాక్ష, ప్రధాన కార్యదర్శులు సిరాజ్, చరణ్, పస్పుల రాజు గౌడ్, ఉదయ్, రాజు మాస్క్ పాటోడీ, నారాయణ సిండే, పొ ట్టిపెల్లి విజయ్, శశికళ చౌహా న్. గంగాధర్, సిరాజ్, అర్బాత్ ఖాన్, నగేష్ దూస, తది తరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విలేజ్ పోలీస్ విధులు కీలకం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి):** అమాయక ప్రజలను వేధించే, హింసించే, వారి వద్ద దౌర్జన్యం తో డబ్బులు వసూలు చేసే రౌ డీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల లను, కేడీలను ఉక్కు పాదంతో అణ చివేసే చర్యలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ తెలియజేశా రు. శుక్రవారం ఆదిలాబాద్ సబ్ డివిషనల్ అధికారులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని స మావేశ మందిరంతో, ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో వేరువేరుగా సమావేశం ఏర్పా టు చేసి పలు అంశాలపై సి బ్బందికి పలు సూచనలు చేశా రు. ఈ సందర్భంగా ఆదిలాబా ద్ జిల్లాను గంజాయి రహిత జి ల్లాగా నిర్మాణానికి ప్రతి ఒక్క పోలీసు పూర్తిస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం జిల్లాలో దాదాపు 141 కేసులలో 290 మంది నిం దితులను అరెస్టు చేయగా వా రి వద్ద నుండి దాదాపు 40 కి లోల గంజాయి 2200 గంజా యి మొక్కలను స్వాధీనం చే సుకోవడం జరిగిందని తెలిపా రు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన పండించిన వ్యాపారం చేసిన సేవించిన చట్టపరంగా కఠిన చర్యలతో అణచివేయ డం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తు ను నాశనం చేస్తుందని, గంజా యి వల్ల ప్రభుత్వ పథకాలు రా కుండా ఉంటాయని, పండించి న వారు చట్ట ప్రకారం జైలుకు వెళ్లాల్సిందే అని తెలిపారు. అ దేవిధంగా జిల్లాలో రౌడీలు స స్పెక్ట్ లు ప్రతివారం తనిఖీ చే స్తూ వారి కదలికలను పరిశీ లించాలని, ఎలాంటి సందర్భం లోనైనా అమాయకులను, ప్రజ లను హింసించిన, మోసం చేసి న, దౌర్జన్యం చేసిన వారి పై త గు చర్యలు తప్పవని హెచ్చ రించారు. జిల్లాలో నమోదైన రౌడీ షీటర్లు ఎలాంటి నేరాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో ఉన్న వారిపై రౌడీ షీట్లు ఎత్తి వే సే చర్యలు చేపడతామని తెలి పారు. ప్రతి గ్రామం లో విలేజ్ పోలీస్ అధికారి కీలకంగా వ్య వ హరిస్తారని, గ్రామాలలో జ రుగు రాజకీయ,అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమా చారాన్ని సేకరించి ముందస్తు శాంతిభద్రతల సమస్యలు త లెత్తకుండా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూ చించారు. జిల్లాలో ఉన్న గన్ లైసెన్సుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించా రు. నేరం చేసిన ప్రతి ఒక్క నిం దితుని వేలిముద్రలను నమో దు చేసి ఆన్లైన్ లో రికార్డు చే యాలని సూచించారు. గతం లో తరచూ నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్లు చేస్తూ కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, పట్టణ సిఐలు సర్కిల్ ఇ న్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ ఎస్హెచ్వోలు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి) :** సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమా చార హక్కు చట్టం వారోత్సవా లలో భాగంగా శుక్రవారం అద నపు కలెక్టర్ కార్యాలయం, పెన్ గంగాభవన్ లో ఏర్పాటు చేసి న జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ఈ చట్టంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉం డాలని, ఆర్ టిఐ చట్టంను స మర్ధవంతంగా నిర్వహించాల న్నారు. సమాచార హక్కు (ఆ ర్ టిఐ) చట్టం, 2005, ప్రభు త్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబు దారీత నాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టంగా ఉం దని, ప్రభుత్వం నుండి సమా చారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పిం చడానికి ప్రతి సంవత్సరం అక్టో బర్ 5 నుండి 12 వరకు ఆర్ టి ఐ వారోత్సవాలు జరుగు తా యన్నారు. ప్రభుత్వ కార్యకలా పాలలో పారదర్శకతను తీసు కురావడం, ప్రభుత్వ అధికారు లు తమ చర్యలకు జవాబు దారీగా ఉండేలా చేసిన ఈ చ ట్టం పట్ల అధికారులు పూర్తి అ వగాహన కలిగి ఉన్నప్పుడే ద రఖాస్తు దారుడు కోరిన సమా చారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వ గలుగు తార న్నారు .ప్రతి ప్రభుత్వ కార్యాల యంలో పౌర సమాచార అధి కారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారు లు ఉంటారన్నారు. ఎప్పటి క ప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బందికి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్ర మాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు అందించాలి

**జిల్లా వైద్యాధికారి డా. నరేంద ర్ రాథోడ్**

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు అందించాలని జిల్లా వైద్యా ధికారి డా. నరేందర్ రాథోడ్ అ న్నారు. శు క్రవారం ఉట్నూర్ లో గల అదనపు జిల్లా వైద్యాధికా రి కార్యాలయంలో జిల్లా అదన పు వైద్యాధికారి డా. మనోహ ర్, డా. సాధన లతో కలిసి వై ద్యాధికారులు, సూపర్ వైజర్ లతో మాతా శిశు సంరక్షణ, గ ర్భవతుల నమోదు, రక్తహీన తతో బాధపడుతున్న గర్భవ తులను గుర్తించి సరైన వైద్యం అందించడం, హిమోగ్లోబిన్ శా తాన్ని పెంపొందించడం అంశా లపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడు తూ ఆసుపత్రులకు వచ్చే ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మా తా శిశు సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణుల వివరాలను నమోదు చేసి స మయానుసారంగా వారికి అ వసరమైన పరీక్షలు నిర్వహిం చి, మందులు అందించాలని తెలిపారు. రక్తహీనతతో బాధ పడుతున్న గర్భిణులను గు ర్తించి వైద్య సేవలు అందించ డం, తీసుకోవలసిన పౌష్టిక ఆ హారంపై అవగాహన కల్పించా లని, ఐరన్ ఇంజక్షన్లు అందిం చడంతో పాటు హైరిస్క్ గర్భవ తులను ఎప్పటికప్పుడు పరీక్షి స్తూ తగు చర్యలు తీసుకోవాల ని తెలిపారు. ఎన్ సి డి కార్య క్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య కార్యకర్త లు ప్రతిరోజు ఎన్ సి డి కార్యక్ర మంలో రక్తపోటు, మధు మే హం, క్యాన్సర్ వంటి వ్యాధులు ఉన్నవారిని గుర్తించి పోర్టల్ లో నమోదు చేయాలని, క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తెమడ పరీక్ష శాతం పెంచా లని, అనుమానితులకు ఎక్స్ రే చేయించాలని తెలిపారు. క్షే త్రస్థాయిలో ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి డా. సుమలత, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డా. శ్రీధ ర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీ పై కంది శ్రీనివాస రెడ్డి జూమ్ మీటింగ్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి):** దేశ వ్యాప్తంగా సంచలనం సృ ష్టించిన ఓట్ చోరీ అంశాన్ని ప్ర జల్లోకి బలంగా తీసుకెళ్లాలన్న ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలతో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గంలో ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి నేతృత్వంలో క్యాంపె యిన్ నిర్వహిస్తున్నారు. శుక్ర వారం తన క్యాంపు కార్యాల యం నుండి నియోజక వర్గం లోని పార్టీ నాయకులు, కార్య కర్తలతో ఇదే అంశంపై జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఓట్ల చోరీ కేవలం బీహార్ లో మాత్ర మే కాకుండా ఉత్తర ప్రదేశ్, హ ర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా జరిగిందని అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లో కి బలంగా తీసుకువెళ్లి పత్రాల పై సంతకాల సేకరణ చేసి బీజే పీ విధానాలను ఎండగట్టాలని కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులకు సూచించారు. సంతకాలు పూ ర్తి చేసిన పత్రాలను రేపటి లో గా తన క్యాంపు కార్యాలయం లో అందించాలని సూచించా రు.

